తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
18 మే 2026
పేజీలు : 08
Follow :

# చెన్నకేశవ స్వామి ఆలయం పునర్నిర్మాణం చేయాలి

**చింతపల్లి గూడంలో వందేళ్ల చరిత్ర కలిగిన ప్రాచీన దేవాలయం కూల్చివేతపై ఆవేదన**

- ఆలయం వద్ద ప్రత్యేక పూజలు
- గ్రామ దైవంగా భావించే ఆలయాన్ని కాపాడాలి
- దళిత చైతన్య వేదిక డిమాండ్



**ఇబ్రహీంపట్నం, మే 17 (జనంసాక్షి):** ఆదిబట్ల డివిజన్ పరిధిలోని చింతపల్లి గూడ గ్రామంలోని ప్రగతి వెంచర్స్‌లో ఉన్న పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద గ్రామస్థులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని గ్రామ ప్రజలు అత్యంత పవిత్రమైన దేవస్థానంగా భావిస్తూ తరతరాలుగా పూజలు చేస్తున్నారు.

ఇటీవల ఆలయం కూల్చివేత ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి చేరుకుని శ్రీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, “మా గ్రామ దైవంగా భావించే చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించాలి. వందేళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని కాపాడటం అందరి బాధ్యత” అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సమాజంలో విభేదాలకు దారితీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జోగు శేఖర్, ఉడుతల రవి గౌడ్, జోగు సంజీవ్, కొండ్రు రాములు, జోగు పోచయ్య, జోగు స్వామి, జోగు రాములు, జోగు పెంటయ్య, జోగు ముత్తయ్య, జోగు మహేందర్, చెరుకూరి గిరి తదితరులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలతో పాల్గొన్నారు.



## సెంటరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**మొయినాబాద్ సెంటరింగ్ అసోసియేషన్ వినతి పత్రం సమర్పణ**

**మొయినాబాద్, మే 17 జనంసాక్షి :** మండల కేంద్రానికి చెందిన సెంటరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మొయినాబాద్ సెంటరింగ్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా సెంటరింగ్ కార్మికులు ఉపాధి సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2016లో సుమారు 46 మంది కార్మికులతో ప్రారంభమైన సంఘం ప్రస్తుతం 51 మంది సభ్యులతో కొనసాగుతోందని పేర్కొన్నారు. భవన నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, బీమా, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల పిల్లలకు విద్యా సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సెంటరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన పెద్దింటి నవీన్

**వికారాబాద్ మే 17, (జనంసాక్షి):** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దింటి నవీన్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాంరెడ్డి, బీసీ నాయకులు ప్రకాష్, పాలమూర్ యోగేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్‌ను సన్మానించిన జెనిగె విష్ణువర్ధన్



**హయత్ నగర్, మే 17 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం, హయత్ నగర్ పాత జాతీయ రహదారి, అన్మగల్ బస్తి లోని అంబేద్కర్ విగ్రహానికి 180 వ జ్ఞానమాల సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ హాజరై, వారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అన్మగల్ బస్తి కమిటీ అధ్యక్షులు జెనిగె కుమార్ శాలువా వేసి భాస్కర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బోడ నరసింహ, గంగని కిషన్, బోడ యాదయ్య, గంగని రాము, కాటేపాక యాదయ్య, కాటపాక నరసింహ, జెనిగె గిరి, ఆర్ రజిని పాల్గొన్నారు.



## సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**జాతీయ జెండా ఆవిష్కరించిన రమకాంతారావు**

శంకర్ పల్లి, మే 17(జనంసాక్షి) : మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం సేవాదళ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమాకాంత రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాదళ్ అనేది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజాసేవ విభాగమని, సేవాదళ్ అనేది కులం, మతం చూడకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని మరియు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు 2018లో కేరళ వరదల్లో సేవాదళ్ బృందాలు ఎంతగానో కృషి చేశాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్ హరిత కృష్ణారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, శంకరయ్య, సువర్ణ కృష్ణమూర్తి, అంతయ్య, యాదిరెడ్డి, మాణిక్య రెడ్డి, వడ్ల రాఘవేందర్, రామకృష్ణ, జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి**




**శామీర్‌పేట, మే 17 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి అన్నారు. ఆదివారం మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం శామీర్‌పేట డివిజన్ మందాయి పల్లిలో సంఘం ఆధ్వర్యంలో ‘మీ సమస్య.. మా పరిష్కారం’ కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజల సమస్యలపై వినతులు తీసుకున్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకంను మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజల అందరికి ఉచితంగా అందిస్తామని మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం 130 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి, కోశాధికారి రమేష్ అంబటి, మహిళా శక్తి మై వాయిస్ సంఘం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ జామ్

**• గంటల తరబడి రోడ్డుపైనే నిలిచిపోయిన వాహనాలు • తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**



**ఉప్పల్, మే 17 ( జనం సాక్షి ):** ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో ఆదివారం తీవ్ర ట్రాఫిక్ రద్దీ నెలకొని వాహనదారులు నరకయాతన అనుభవించారు. రహదారులన్నీ వాహనాలతో నిండిపోవడంతో కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు గంటకు పైగా రోడ్డుపైనే నిలిచిపోయాయి. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఉప్పల్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, రోడ్ల మూసివేత, ట్రాఫిక్ మళ్లింపులు కారణంగా పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్‌ను మళ్లించిన మార్గాల్లో కూడా భారీగా వాహనాలు చేరడంతో చిన్న రోడ్లు సైతం వాహనాలతో కిక్కిరిసిపోయాయి. భగాయత్, చిలుకానగర్, నాచారం, హబ్సిగూడ, రామంతపూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణం చాలా మందికి కష్టంగా మారింది. కొందరు వాహనదారులు గంటన్నరకు పైగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నామని వాపోతున్నారు. ట్రాఫిక్ కారణంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అత్యవసర సేవలకు చెందిన అంబులెన్స్‌లు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. సైరన్ మోగించినప్పటికీ వాహనాలు కదలని పరిస్థితి నెలకొనడంతో రోగుల కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. పలుచోట్ల వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం. ట్రాఫిక్ సమస్యపై సోషల్ మీడియాలో కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనదారులు ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్, మల్కాజిగిరి పోలీసులను ట్యాగ్ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ నిర్వహణలో సమన్వయం లోపించిందని, ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ప్రకారం, ఫ్లైఓవర్ పనుల కారణంగా ఇప్పటికే ఉప్పల్ ప్రాంతంలో రోజువారీగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నప్పటికీ, ఆదివారం పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని చెబుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో వాహనాల రాకపోకలు పెరగడంతో రహదారులన్నీ స్తంభించిపోయాయి. ఇక పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. కీలక జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని మోహరించి ట్రాఫిక్ క్లియర్ చేసే ప్రయత్నాలు చేపట్టారు. అయినప్పటికీ వాహనాల రద్దీ భారీగా ఉండటంతో సమస్య వెంటనే పరిష్కారం కాలేదని తెలుస్తోంది. అధికారులు వాహనదారులకు సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచిస్తున్నారు. ముందస్తుగా ట్రాఫిక్ అప్‌డేట్స్ తెలుసుకుని ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ సమస్యలు కొనసాగే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# దేవాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**కేశంపేట, మే 17 (జనం సాక్షి):** కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి నూతన కమిటీని గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. దేవాలయ చైర్మన్ గా  చిల్వేరు చంద్రయ్య , వైస్ చైర్మన్ గా గుత్తి రంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కసాబ్ రాజేందర్, సహాయ కార్యదర్శిగా మద్దెల శేఖర్, కోశాధికారిగా ఎర్రమోని చెన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా మల్తుంకార్ గోపాల్, సూరమోని సత్యనారాయణ , పల్లాటి కృష్ణయ్య , చిలువేరు మల్లయ్య , చెదురువెల్లి సుదర్శన్ గౌడ్, వడ్ల జంగాచారి, చాకలి జంగయ్య లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సపురా అమేర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు నాగరాజు, నాయకులు దిద్దెల జంగయ్య , నారాయణరెడ్డి , ఎర్ర నరసింహ, తోట వెంకటేష్, ముత్యాలు, పద్మోజీ, గోపాల్ రెడ్డి, నరసింహా, లింగయ్య , శ్రీను, బాలాజీ, మల్లేష్, కుమ్మరి కృష్ణయ్య, అంజయ్య, శ్రీశైలం, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ , అవ్వారి శ్రీను , రాము, లింగం, అంజి, రాజు, సాయి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు సాధించిన రుషికి ఘన సన్మానం



**ఉప్పల్, మే 17 ( జనం సాక్షి ):** తెలంగాణ ఎప్‌సెట్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు సాధించి చిలుకానగర్ డివిజన్‌కు గర్వకారణంగా నిలిచిన విద్యార్థిని రుషిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో నివసిస్తున్న మల్లాడి కొండల్ రెడ్డి కుమార్తె రుషి ఈ అరుదైన ఘనత సాధించడం పట్ల ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదలైన తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో రుషి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం విశేషం. సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని కష్టపడి చదివి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. రుషి విజయంతో చిలుకానగర్ డివిజన్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి రుషికి ఫోన్ ద్వారా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానం సంపాదించవచ్చని, రుషి సాధించిన విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ రుషి నివాసానికి వెళ్లి ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించి, రుషి సాధించిన విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని కొనియాడారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, "రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం చిన్న విషయం కాదు. రుషి ఎంతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించింది. మన ప్రాంతానికి చెందిన అమ్మాయి రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించడం మనందరికీ గర్వకారణం. రాబోయే రోజుల్లో రుషి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. అలాగే రుషి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని డివిజన్‌కు చెందిన విద్యార్థులు కూడా విద్యారంగంలో ప్రతిభ కనబరచాలని సూచించారు. చదువుపై పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధన ఉంటే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. రుషి వంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అమరేశ్వరి, నల్లవల్లి మహేందర్, మాచర్ల బలరాం, అమర్, సత్యం, సురేందర్, సమత, సుమలత, కిరణ్ తదితరులు పాల్గొని రుషికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు కూడా రుషి ఇంటికి చేరుకుని ఆమె విజయాన్ని అభినందించారు.

# వినాయక హాస్పిటల్‌లో ప్రతి నవజాత శిశువుకు ఉచిత బేబీ కిట్

**• ప్రసవించిన ప్రతి తల్లికి వినాయక హాస్పిటల్ శుభవార్త.**
**• వినాయక గ్రూప్ అధినేత వర్త్య విట్టల్ నాయక్.**



**తాండూరు మే 17జనంసాక్షి)** తాండూరు నియోజకవర్గంలోని వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రసవం కోసం వచ్చే మహిళలకు ఉచితంగా న్యూ బోర్న్ బేబీ కిట్ అందజేస్తున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే కిట్ తరహాలోనే ఈ కిట్‌ను హాస్పిటల్ సొంతంగా పంపిణీ చేస్తోంది. కుంచారం గ్రామానికి చెందిన అంబిక ప్రసవం కోసం వినాయక హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. డాక్టర్ అమృత్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నూతనంగా ప్రవేశపెట్టిన బేబీ కిట్‌ను వినాయక గ్రూప్ అధినేత వర్త్య విట్టల్ నాయక్ చేతుల మీదుగా అంబికకు అందజేశారు. విట్టల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి బిడ్డ అందమైన ఆరంభానికి అర్హులు అనే ఉద్దేశంతో ప్రేమ, శ్రద్ధ, ఆనందంతో చిన్నారులకు స్వాగతం పలుకుతున్నాం" అని హాస్పిటల్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సదుపాయం ఇప్పటికే అమల్లోకి వచ్చిందని, నవజాత శిశువుల సంరక్షణలో తల్లిదండ్రులకు తోడ్పాటు అందించడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. మా హాస్పిటల్‌లో ప్రసవం కోసం వచ్చిన మహిళలకు, మగ బిడ్డ అయినా ఆడబిడ్డ అయినా, ప్రసవం తర్వాత ఉచితంగా న్యూ బోర్న్ బేబీ కిట్ అందజేస్తాం" అని తెలిపారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటం పట్ల హాస్పిటల్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమృత్ రాథోడ్, డాక్టర్ నితీష్, హాస్పిటల్ సూపర్‌వైజర్ నరేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ ఆధ్వర్యంలో రైతులకు అండగా కొనుగోలు కేంద్రం

**• బాగాయిపల్లి, జెక్కపల్లిలో రైతులకు ఊరట. • పట్లోళ్ల నర్సిములు చేతుల మీదుగా ప్రారంభం.**
**• రైతు ఇంటి ముంగిటకే కొనుగోలు కేంద్రం. • దళారుల బెడదకు చెక్, ప్రభుత్వ మద్దతు ధర నేరుగా రైతుకే**



**యాలాల మే 17 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని బాగాయిపల్లి, జెక్కపల్లి గ్రామాల్లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు  ప్రారంభించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మత్స్య సంఘం అధ్యక్షులు శ్రీధర్, మాజీ కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, యాలాల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైహిపాల్, సీనియర్ నాయకులు హన్మంతు, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అమరానాథ్ రెడ్డి పాల్గొన్నారు. తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యు వెంకటేష్, లక్ష్మి కాంత్ రెడ్డి, రామకృష్ణ తదితరులు హాజరయ్యారు. రైతులకు మద్దతు ధర భరోస ద్వారా రైతులు తమ వరి పంటను ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# సీఎం ఆర్ ఎఫ్  చెక్కులను మంజూరు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి )** పాలమూరుఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేశారు మంజూరైన చెక్కులను జిల్లేడు చౌదరిగుడా మండల్ బిఆర్ఎస్ నాయకులు చౌదరి గూడెం మండల కేంద్రంలో లబ్ధిదారులకు  పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం అధ్యక్షుడు బాబురావు. అక్రమ్ భాయ్, జబ్బర్. సర్పంచ్ జంగయ్య. మాజీ ఎంపిటిసి పిటల  రమేష్. ఇంద్రనగర్ ఉప సర్పంచ్, ముష్టిపల్లి సర్పంచ్ మల్లేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ కోనేరు నర్సింగరావు రామ్ చరణ్. పార్టీ సీనియర్ నాయకులు గుర్రంపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్‌పై భారీ ట్రాఫిక్ ఆంక్షలు

- ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నిర్మాణ పనులతో వరంగల్ వైపు రహదారి తాత్కాలిక మూసివేత
- బస్టాప్‌ల మార్పు.. వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు.. ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు
- ట్రాఫిక్ నియంత్రణకు విస్తృత ఏర్పాట్లు చేసిన పోలీసులు



**ఉప్పల్, మే 17 (జనం సాక్షి):** నగరంలో ప్రతిరోజూ లక్షలాది వాహనాల రాకపోకలతో అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ రింగ్ రోడ్‌పై భారీ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఉప్పల్ -- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల్లో కీలక దశ అయిన ఫ్లైఓవర్ పిల్లర్‌ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉప్పల్ విద్యుత్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతుండటంతో ఆదివారం, మే 17 ఉదయం నుంచి ఉప్పల్ రింగ్ రోడ్ మీదుగా వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆ మార్గాన్ని ఉపయోగించే వేలాది మంది వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉండటంతో ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నారు. ప్రజలు ట్రాఫిక్ మార్పులను గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, ముఖ్యంగా అత్యవసర ప్రయాణాలు చేసే వారు అదనపు సమయాన్ని కేటాయించాలని అధికారులు సూచించారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు కొంతకాలం ఈ ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నట్లు సమాచారం. బస్టాప్‌ల మార్పుతో ప్రయాణికులకు సూచనలు ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయం సమీపంలో ఉన్న వరంగల్, హనుమకొండ, యాదాద్రి గుట్ట వైపు వెళ్లే బస్సుల స్టాప్‌ను తాత్కాలికంగా ఉప్పల్ నల్ల చెరువు కట్ట ప్రాంతానికి మార్చినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఆ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇకపై కొత్తగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాప్ నుంచే బస్సులు ఎక్కాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ బస్టాప్‌ను ఉపయోగిస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది కలిసి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయనున్నారు. వరంగల్ వైపు భారీ వాహనాలకు మళ్లింపు హబ్సిగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే లారీలు, బస్సులు మరియు ఇతర భారీ వాహనాలను హబ్సిగూడ చౌరస్తా -- నాచారం -- మల్లాపూర్ -- ఐవోసీ -- చెంగిచర్ల మార్గం ద్వారా వరంగల్ రహదారికి మళ్లించనున్నారు. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో కీలక కూడళ్ల వద్ద అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు. అలాగే వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వచ్చే భారీ వాహనాలు నాగోల్ బ్రిడ్జి కింద యూ టర్న్ తీసుకుని తిరిగి ఉప్పల్ వైపు రావాలని సూచించారు. వరంగల్ వైపు వెళ్లే వాహనాలు హెచ్ఎండీఏ లేఅవుట్ మార్గం ద్వారా వరంగల్ హైవేకు చేరుకోవాలని అధికారులు పేర్కొన్నారు. చిన్న వాహనాలకు ప్రత్యేక మార్గాలు కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వంటి చిన్న వాహనాలను ఉప్పల్ ఇందిరాగాంధీ పార్క్ నుంచి లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక దారి ద్వారా వరంగల్ రహదారికి అనుమతించనున్నారు. వరంగల్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే వాహనాలను ఉప్పల్ ఏషియన్ సినీ థియేటర్ ఎదుట ఉన్న హెచ్ఎండీఏ రోడ్డుమార్గంగా నాగోల్ రోడ్డుకు మళ్లించనున్నారు. ద్విచక్ర వాహనదారులు నాగోల్ మెట్రో పిల్లర్లు 812, 813 వద్ద నుంచి ఉప్పల్, సికింద్రాబాద్ వైపు ప్రయాణించాలని సూచించారు. ఈ మార్గాల్లో వేగ పరిమితులు పాటించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని హెచ్చరించారు. ఓఆర్ఆర్ మీదుగా నగరంలోకి భారీ వాహనాలు వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే బస్సులు, లారీలు మరియు ఇతర భారీ వాహనాలన్నీ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మీదుగా హయత్‌నగర్ మార్గం ద్వారా నగరంలోకి ప్రవేశించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకించి పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ తీవ్రంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు వీలైనంతవరకు ప్రత్యామ్నాయ రహదారులను వినియోగించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు, ఫైర్ సర్వీస్ వాహనాలకు ప్రత్యేక మార్గాలు కల్పించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు విస్తృత ఏర్పాట్లు ఉప్పల్ చౌరస్తా, నాగోల్, నాచారం, మల్లాపూర్, చెంగిచర్ల తదితర కీలక కూడళ్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించారు. మార్గదర్శక బోర్డులు, బ్యారికేడ్లు, హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేసి వాహనదారులకు ముందస్తు సమాచారం అందిస్తున్నారు. ట్రాఫిక్‌ను పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక మానిటరింగ్ కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉప్పల్ -- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పూర్తయిన అనంతరం ఉప్పల్ -- వరంగల్ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ నగర రవాణా వ్యవస్థకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. అప్పటివరకు ప్రజలు సహనంతో ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, సూచించిన మార్గాలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గోరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించం

### బక్రీద్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి



**ఉప్పల్, మే 17 (జనం సాక్షి):** బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప్పల్ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. గోరక్షణ పేరుతో కొందరు వ్యక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సమాజంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, అలాంటి చర్యలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని స్పష్టం చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతలు, సామాజిక సామరస్య పరిరక్షణ, ప్రజల సహకారం వంటి అంశాలపై ఉప్పల్ ఏసీపీ కార్యాలయంలో ప్రత్యేక పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, మత పెద్దలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, గోరక్షణ సంఘాల సభ్యులు, కాలనీ ప్రతినిధులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, “అక్రమంగా గోవులను తరలిస్తున్నారనే సమాచారం వచ్చినప్పుడు ఎవరూ స్వయంగా వెళ్లి వాహనాలను అడ్డుకోవద్దు. అలాంటి సందర్భాల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అవసరమైతే డయల్-100కు కాల్ చేయాలి. కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గొడవలకు దిగితే పరిస్థితులు అదుపు తప్పే అవకాశం ఉంది” అని పేర్కొన్నారు. కొంతమంది భావోద్వేగాలకు లోనై చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నారని, దీనివల్ల చిన్న ఘటనలే పెద్ద ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు సహనం పాటిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం ఉంచాలని కోరారు. ప్రతి ఫిర్యాదును పోలీసులు అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని భరోసా ఇచ్చారు. బక్రీద్ సమయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు, పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులు ఎక్కువయ్యే అవకాశముందని ఏసీపీ హెచ్చరించారు. ఎలాంటి నిర్ధారణ లేని సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని, అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే పండుగలను ప్రశాంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి, నాచారం డీఐ మాన్‌సింగ్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, కాలనీ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి పహారా, అనుమానాస్పద వాహనాల తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి అంశాలపై కూడా చర్చించారు.

### కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తూ

# అభివృద్ధికై కృషి చేస్తా



**నిజాంపేట్ మే 17( జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గ్రీన్ హిల్స్ కాలనీ లో ఆదివారం మార్నింగ్ వాక్ సందర్శించిన రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కాలనీ ప్రజలతో కలిసి గ్రీనీస్ కాలనీ లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ రోడ్లను పరిశీలించడం నేరుగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి ఉన్నాయని డ్రైనేజీలు, రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికై ఖచ్చితంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ప్రతిరోజు బస్తీ బాట కార్యక్రమంతో బహుదూర్ పల్లి డివిజన్ లోని ఉన్న ప్రతి ఒక్క కాలనీలను సందర్శించి నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఆర్ సాధు యాదవ్ వేణు కుమార్ ప్రవీణ్ ముదిరాజ్ ,కాలనీ అధ్యక్షులు అమర్ పటేల్ దామోదర్, రాజిరెడ్డి ,రాజశేఖర్ ,వీరన్న ,బీరప్ప, చంద్రయ్య ,శ్రీనివాస్, కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపా కల్పనలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు .
- కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



**నిజాంపేట్ మే 17( జనం సాక్షి)** ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుండి దేశవ్యాప్తంగా వివిధ రకాల విమర్శలు వ్యతిరేకత వ్యక్తం అవుతుందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీకి చెందిన నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ)లు జాగ్రత్తతో వ్యవహరించాలని తెలిపారు . మరణించిన ఓటర్లను జాబితా నుండి తొలగించడం 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా చేర్చడం జరుగుతుందని అన్నారు. అలాగే ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, వివిధ రాష్ట్రాలు వివిధ భాషలకు చెందిన వారు వచ్చి స్థిరపడి ఓటర్లుగా నమోదయ్యారన్నారు. సర్వే కార్యక్రమంలో ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ప్రజల జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యతను పార్టీ శ్రేణులు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ పాటించవలసిన నియమ నిబంధనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు అవగాహన కల్పించారు. 2000 టు జనాభా ప్రతిపాదికను ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు డూప్లికేట్ ఓట్లు, పర్మనెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం కొత్త ఓటర్లను చేర్చడం ఇంకా ఏమైనా చేర్పులు మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు బిఎల్ఏలు సంక్షేమ సంఘాల నాయకులు సీనియర్ సిటిజన్స్ యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంపై చేపటనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకెళ్లాలని చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పలు డివిజన్లకు చెందిన పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పలు సంక్షేమ సంఘాల నాయకులు మహిళా నాయకురాలు అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం సరికాదు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు**



**తాండూరు మే 17 (జనంసాక్షి)** తాండూర్ పట్టణంలో కొంతమంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన పేడ్ ఆర్టిస్టులు నియోజకవర్గంలో ఏ చిన్న సంఘటన జరిగినా అధికార పార్టీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వార్తలు ప్రచారం చేయడం చాలా సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి పరిధిలో వారు పనిచేసే విధంగా ఒక వ్యవస్థ ఉంటుందని, ఆ వ్యవస్థ గురించి అవగాహనలేని వారు ప్రతి సమస్యను రాజకీయ కోణంలో చూస్తూ, డ్రగ్స్ కేసులో దొరికిన రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని ప్రజలు మర్చిపోవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తూ గడుపుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో రోజుకు ఒక్క తప్పుడు కేసు, రోజుకు ఒక్క సంఘటన జరిగేదని అది కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులే అందులో నిందితులుగా ఉండేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం పరిస్థితి అలా లేదని ఎమ్మెల్యే తో పాటు పరిస్థితులు కూడ మారయని దీనిని జీర్ణించుకోలేని కొంత మంది అనవసర విషయాలకు ఎమ్మెల్యేకి ముడిపెడుతూ తప్పుడు ప్రచారం చేస్తే సహించేదే లేదని హెచ్చరించారు.ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే వెంటనే వైద్యుల ద్వారా వివరాలు తెలుసుకోవడంతో పాటు, ఆసుపత్రి పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు .ఎమ్మెల్యే ,మున్సిపల్ చైర్మన్‌తో కలిసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు, అలాగే జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ కూడ హాస్పిటల్ ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీయడం జరిగిందని, అధికారులు, నాయకులు ఎవరైనా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో పని చేస్తారని గుర్తు చేశారు అయితే స్థానిక బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆర్టిస్టులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం తగ్గించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నిరుపేద ప్రజలను ప్రభుత్వ ఆసుపత్రులకు దూరం చేసే కుట్రలను ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు.అలాగే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేని ముస్లిం సోదరులకు దూరం చేయాలనే ఉద్దేశ్యంతో తాండూర్‌లో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే తాండూర్ ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులుగా భావిస్తారని పేర్కొన్నారు. రెండు రోజుల క్రితమే క్యాంపు కార్యాలయంలో పోలీస్ అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, మైనారిటీ పెద్దలతో సమావేశం నిర్వహించి పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారని తెలిపారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని అభివృద్ధికి సూచనలు ఇస్తే స్వాగతిస్తామని, కానీ అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు చేస్తే తాండూర్ ప్రజలు క్షమించరని బాతుల నాగరాజు అన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- **కార్పొరేట్ దోపిడీకి పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలి.**
- **సిపిఎం సిఐటియు దళిత మైనార్టీ ప్రజాసంఘాల డిమాండ్.**



**తాండూరు మే 17జనంసాక్షి)** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం తాండూర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం సిఐటియు ప్రజా సంఘాలు మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం పనిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు.అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకుండా ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా పన్నుల పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తూ సామాన్య ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.వంట గ్యాస్ ధరలు పెరగడంతో మహిళలపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.సిపిఎం పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.డిమాండ్లు....పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి. వంట గ్యాస్ సిలిండర్ ధరను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఇంధనాలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న అధిక ఎక్సైజ్ పన్నులను రద్దు చేయాలి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలి.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం సిఐటియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎండి సాదిక్ సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ శ్రీనివాస్ వీరేశం తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ మండల్ అధ్యక్షులు ఎండి మగ్దుమ్ పూలే అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రఘుపతి తదితరులు ఉన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- **బోడుప్పల్లో 378వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల విజ్ఞానంతో మహనీయుడు అంబేద్కర్**
- **అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**



**బోడుప్పల్-జనంసాక్షి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 378వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఎలాంటి అవకాశాలు లేకున్నా ఎన్నో అవరోధాలను, ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొని, స్వశక్తితో వీధి దీపాల కింద చదివి తన మేధస్సును పెంచుకుని, ప్రపంచంలోనే అత్యుత్తమ విజ్ఞానవంతుడిగా పేరు సంపాదించి, విజ్ఞానంతో పేదరికం జయించవచ్చని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంతేకాకుండా తన మేధస్సును భారత రాజ్యాంగం కోసం వినియోగించి అత్యుత్తమ భారత రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని, అలాంటి మహనీయుని జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని, సమాజ నిర్మాణంలో భాగం కావాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, అల్ల నర్సింగ్ రావు, రాపోలు శ్రీరాములు గిరుగుల యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ పాలమాకుల్‌లో

# చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన పోలీసులు

**రాజేంద్రనగర్,మే17(జనం సాక్షి)** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఈ నెల 6న జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. పాలమాకుల గ్రామానికి చెందిన సుంకరి సువర్ణ (65) అనే మహిళ కిరాణా షాపులో ఉండగా, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చారు. వారిలో ఒకరు రూ.20 ఇచ్చి చాక్లెట్ అడిగి, మహిళ దృష్టి మళ్లించిన సమయంలో ఆమె మెడలో ఉన్న రెండు వరుసల బంగారు గొలుసును లాగేందుకు ప్రయత్నించాడు. బాధితురాలు గొలుసును పట్టుకోవడంతో లాకెట్‌తో పాటు కొంత గొలుసు తెగి నిందితుడు దానిని తీసుకుని సహచరుడితో కలిసి బైక్‌పై పరారయ్యాడు. సుమారు 7 గ్రాముల బంగారం అపహరించబడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరిరాజ్ సింగ్ (27), నాగేంద్ర సింగ్ (39)లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు సచిన్ పరారీలో ఉన్నాడు. నిందితులు మహేశ్వరం మండలం అమీర్‌పేటలో కూలీలుగా పనిచేస్తూ, ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ నిందితులు మహేశ్వరం, షాద్‌నగర్, షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధుల్లో కూడా స్నాచింగ్ కేసులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ పర్యవేక్షణలో, మొయినాబాద్ ఏసీపీ బి. కిషన్ నేతృత్వంలో, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. ఉపేందర్, షాబాద్ ఇన్‌స్పెక్టర్ బి. కాంతారెడ్డి, శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తదితరులు కలిసి కేసును ఛేదించారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచి తదనంతరం కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు.

# సైబర్ మోసాలు చాలా రకాలు




**అంబర్‌పేట్ మే 17 (జనం సాక్షి)** ప్రస్తుతం తెలంగాణలో జనగణన ప్రక్రియ జరుగుతుంది. దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. మీ వివరాలన్నీ జనగణనలో అప్డేట్ చేస్తామని,మొబైల్ ఫోన్ లోకి లింకులు పంపిస్తున్నారు. ఈ లింకులు క్లిక్ చేయగానే అధికారిక వెబ్సైట్ లను పోలి ఉండే నకిలీ పేజీలు ఓపెన్ అయితాయి. అక్కడ మీ పేరు మీ ఆధార్ నెంబర్ వ్యక్తిగత వివరాలు నమోదు చేయమని కోరుతూ చివరికి వెరిఫికేషన్ పేరుతో ఓటీపీని అడుగుతారు.ఓటీపీని చెబితే మీ బ్యాంకులో సొమ్ము క్షణాల్లో మాయమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు పోలీస్ వారు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారంగా జన గణన సిబ్బంది నేరుగా మీ ఇంటికి వచ్చి ప్రాథమిక సమాచారాన్ని మాత్రమే అడుగుతారు. వాట్సప్ ఫోన్ కాల్స్ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి డేటాను సేకరించదని తెలిపారు. ఈ పెళ్లిళ్ల సీజన్లో డిజిటల్ వెడ్డింగ్ పేరుతో జరుగుతున్న స్కామ్లపై అప్రమత్తంగా ఉండాలని తెలియని ఏ లింకును కూడా ఓపెన్ చేయవద్దని అన్నారు ఈ బ్యాంక్ అధికారులైనా మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎకౌంట్ నెంబర్ ని ఓటీపీ నెంబర్లను ఏ ఒక్కటి కూడా అడగరని తెలియజేశారు. రోజుకొక కొత్త విధానంలో సైబర్ నేరగాళ్లు మోసాలను చేస్తూనే ఉన్నారు. ప్రజలందరం అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేస్తే మనం పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టుకునే వెసలు బాటు ఉంది. కానీ చాలామంది బాధితులు సమయం చాలా తీసుకుని కాల్ చేయడం ద్వారా నిందితుడుని త్వరగా పట్టుకునే అవకాశం ఉండదని తెలియజేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మల్కాజిగిరి మే 17(జనంసాక్షి)** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఆనంద్‌బాగ్‌లోని మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఉద్యమకారుడు గుండా నిరంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం జీవో నెంబర్ 679 ద్వారా ప్రభుత్వ సలహాదారు కేశవరావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గతంలోనే ఉద్యమకారులను గుర్తించి, వారికి నిరంతరం చేదోడు వాదోడుగా ఉంటూ ఆపదలో ఆదుకున్నారని గుర్తుచేశారు. గత ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉద్యమకారుల వివరాలను సేకరించి, పార్టీ కోసం కష్టపడుతున్న వారి జాబితాను మైనంపల్లి హనుమంతరావు అధిష్టానానికి పంపించారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మైనంపల్లి ఆదేశాల మేరకు కృతజ్ఞతగా ఈ పాలాభిషేక కార్యక్రమం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు సిరిగిరి నర్సింగ్ రావు, సంతోష్ రాందాస్, నయీంఖాన్, మోతే సాయికుమార్, పార్థసారథి, ములుగు శ్రీనివాస్, కుమార్, రాగం రాజు, గద్దం నరేష్, అరుణ్ కుమార్, కార్తీక్, గఫూర్, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం




రాజేంద్రనగర్,మే17(జనంసాక్షి) శివరాంపల్లి గ్రామంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమం భక్తి, ఐక్యత, హిందూ ధర్మ చైతన్యంతో ఘన విజయాన్ని సాధించింది. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, సేవా బృందాలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, స్వధర్మ ఆచరణ, సేవా భావం వంటి అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాధా మనోహర్ దాస్, డా. అన్నదాన సుబ్రహ్మణ్యం, డా. ఆశా జోషి హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, క్రమశిక్షణతో కొనసాగి గ్రామ ప్రజల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించింది. హిందూ సమాజ పరిరక్షణ, భారతీయ సంస్కృతి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శివరాంపల్లి గ్రామ ప్రజలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘట్‌కేసర్ బొడ్రాయి వేడుకల్లో భక్తి సందడి

- వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మే 17 ( జనం సాక్షి ): మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ ఘటేస్సర్ సర్కిల్ 6వ డివిజన్ పరిధిలోని ఘట్‌కేసర్ గ్రామ బొడ్రాయి 2వ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, డొంకిని బిక్షపతి గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బండారి ఆంజనేయులు గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ పాల్గొన్నారు. అలాగే నాయకులు రెడ్యానాయక్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, సయ్యద్ అబ్దుల్ ఆజీజ్ అనుబాయ్, పల్లె విజయ్ గౌడ్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, రొడ్డ యాదగిరి, భోగ అర్జున్, ఎర్రోళ్ల సత్తి, ఎండి నజీర్, ఎంఎ ఖలీల్, రాధాకృష్ణారెడ్డి, వరికుప్పల లింగస్వామి, రఘు, అబ్బగోని నాగరాజు గౌడ్, పల్లె సంజయ్ గౌడ్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు చారి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. బొడ్రాయి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అక్రమ సంబంధం నేపథ్యంలో మేస్త్రి జయరాంపై కత్తులతో దాడి



జనంసాక్షి ఫరూఖ్ నగర్ షాద్‌నగర్ పట్టణంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మేస్త్రి జయరాంపై కత్తులతో దాడి చేసి, గొంతు కోసి పరారయ్యారు. తీవ్ర గాయాలతో కుప్పకూలిన జయరాంను స్థానికులు, పోలీసులు కలిసి వెంటనే షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. చౌదర్‌గూడ మండలం పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన జయరాం గత కొన్నేళ్లుగా షాద్‌నగర్‌లో నివాసం ఉంటూ మేస్త్రి పనులు చేసుకుంటూ భార్య, పిల్లలను పోషిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున శివరాం నాయక్ ఆసుపత్రి సమీపంలో ఉండగా ఇద్దరు వ్యక్తులు అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కత్తులతో దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దుండగులు జయరాంను విచక్షణారహితంగా పొడిచి, గొంతు కోసి అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పాత కక్షలా, వ్యక్తిగత విభేదాలా,లేక అక్రమ సంబంధం అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. పట్టణంలో నడిబొడ్డున జరిగిన ఈ దారుణ ఘటన స్థానికుల్లో భయాందోళనలకు గురిచేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అక్రమ సంబంధాల నేపథ్యంలోని ఈ గొడవ జరిగినట్టు తెలుస్తుంది.

## పుస్తక జ్ఞానంతో పాటు శారీరక దృఢత్వం సాంస్కృతిక చైతన్యం అవసరం

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు




హయత్ నగర్, మే 17 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మే 11-17 వరకు వారం రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన "విద్యా వారోత్సవాలు" కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షతన ముగింపు వేడుకలు ముగిశాయి. ఈ వారోత్సవాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, ఉపాధి అవకాశాల మెరుగుదలకు దోహదపడేలా ప్రతిరోజూ వైవిధ్యభరితమైన కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ విద్యా వారోత్సవాలు మన విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపాయి. కేవలం తరగతి గది విద్యకే పరిమితం కాకుండా, సాంకేతిక పరిజ్ఞానం ఏ ఐ సామాజిక సేవ ( ఎన్ ఎస్ ఎస్), నైపుణ్య శిక్షణ వంటి అంశాల్లో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించినప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు శారీరక దృఢత్వం, సాంస్కృతిక చైతన్యం అవసరమని ఈ వారం రోజుల్లో జరిగిన వైవిధ్యభరిత కార్యక్రమాలు నిరూపించాయి. ఈ వారోత్సవాల విజయవంతానికి సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, ఆర్థిక సాయం అందించిన దాతలకు, పూర్వ విద్యార్థులకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2024-25 విద్యా సంవత్సరంలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులు బి.ఏ బి. నితీన్, పన్నాల సుమన్, బి.కామ్ ముదావత్ రాజు, ఎన్. పవన్ కుమార్, తంగెళ్ళ మనీష, బి.ఎస్సీ లైఫ్ సైన్స్ బెజ్జంకి శ్రీదేవి, బక్రామ్ యమున, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్ బోడిసె భార్గవి, వెంకటాపురం బాలాజీ, జువాలజీ తెలంగాణ పిజిసెట్ లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన తేజశ్రీ, తెలంగాణ హైకోర్టులో ఉద్యోగం సంపాదించిన అనిల్ కుమార్ లను, 2025 -26 విద్యా సంవత్సరం విద్యార్థులు - ఎన్.సి.సి. క్యాడెట్స్ - కృతిక బిఏ తృతీయ సంవత్సరం, మల్లేశ్వరి బిఏ తృతీయ సంవత్సరం, ప్రీ రిపబ్లిక్ డేలో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ - మీన బిఏ తృతీయ సంవత్సరం, గణేష్ బిఏ తృతీయ సంవత్సరం, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న కె. ధోని బిఏ ద్వితీయ సంవత్సరం, సౌమ్య బికామ్ ప్రథమ సంవత్సరం, కె. మహేష్ -- బిబిఏ తృతీయ సంవత్సరం, సాంస్కృతిక అంశాలు ప్రదర్శించిన అన్నుల్ బిఏ ప్రథమ సంవత్సరం, రితిష -- బిబిఏ ద్వితీయ సంవత్సరం, అక్షయ్ బికామ్ ప్రథమ సంవత్సరం లను బహుమతు లతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. డి. మధు, సీనియర్ అధ్యాపకులు డా. ఎస్ సుబ్రహ్మణ్యం, కళాశాల సాంస్కృతిక విభాగం సమన్వయకర్త డా. అపర్ణాచతుర్వేది, వ్యాయామ విద్య అధ్యాపకులు డా. అనిత, గ్రంధ పాలకులు డా. దుర్గ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఈ. యాదగిరి రెడ్డి, డా ఎస్. శారద, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న ఆలూరు గ్రామానికి మందకృష్ణ మాదిగ రాక



చేవెళ్ల, మే 17 (జనంసాక్షి) ఆలూరు లో ఈనెల 30న మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆలూరు ఆధ్వర్యంలో మహనీయుల గోడ పత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈనెల 30వ తేదీన ఆలూరులో జరిగే మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగా, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, ప్రముఖ రచయిత గోరేటి వెంకన్న, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మండల పరిధిలోని అన్ని సంఘాల వారు, వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, చేవెళ్ల మాజీ ఉప గంగి యాదయ్య, సిపిఐ కార్యదర్శి రామస్వామి, ఎమ్మార్పీఎస్ ఆలూరు గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మహేందర్, అనంత రాములు, పేష్కరి రాజు, రమేష్, సునీల్, తలారి రాజు, మోకారం రాజు కుమార్, మైసయ్య, రాజు, బిక్షపతి, బెన్నీ, ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులు, సహకారమే తనకు మరింత సేవ చేసేందుకు ప్రేరణనిస్తుంది

కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మే 17 (జనం సాక్షి) ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీవాసులు స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. తమ కాలనీలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో ఆనందం వ్యక్తం చేసిన కాలనీవాసులు, ఈ అభివృద్ధి పనులకు కృషి చేసిన నవజీవన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కావడం వల్ల కాలనీలో రవాణా సౌకర్యం మెరుగుపడిందని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా కళ్లెం నవజీవన్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, సహకారమే తనకు మరింత సేవ చేసేందుకు ప్రేరణనిస్తుందని తెలిపారు. హయత్‌నగర్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు పెల్లకూరి సుబ్బారెడ్డి, అధ్యక్షులు యాకాల రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కేమ జనార్ధన్, సభ్యులు కదారి సత్యనారాయణ, ముక్కాశీల అంజయ్య, కట్ట మల్లయ్య, సరికొండ రామ్ రెడ్డి, శనగపాటి సునీల్, బత్తుల మల్లేశం, గుండారపు రాజారాం, గుర్రం శ్రీనివాస్, జయ ప్రకాష్, జానకి రెడ్డి, రవి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.